క్లుప్తంగా

జాతరలో పాల్గొన్న రంగయ్య



ఉత్సవాల్లో పాల్గొన్న తలారి రంగయ్య

కుందుర్పి: మండలంలోని బెస్తరపల్లి గ్రామంలో వందేళ్ల తర్వాత జరిగిన బొమ్మలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో కళ్యాణదుర్గం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పాల్గొన్నారు. యాదవుల ఆరాధ్య దైవం బొమ్మలింగేశ్వరస్వామి, ఈరన్నస్వామి, ఎల్లమ్మ దేవతలకు ప్రత్యేకంగా పూజలు చేయించారు.

భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు



ఇఫ్తార్‌లో పాల్గొన్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: పవిత్ర రంజాన్ మాసం ఆదివారం నుంచి భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. రంజాన్ మాసం తొలిరోజు మసీదులు ప్రార్థనలతో కిక్కిరిశాయి. ఉపవాసం, ఐదు పూటల నమాజ్, రాత్రి ఖురాన్ పఠనం (ప్రత్యేక తరావీ నమాజ్) లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో నెలరోజుల పాటు ముస్లింలు గడుపుతారు. ఐదు పూటల నమాజ్, సాయంత్రం ఇఫ్తార్ కార్యక్రమాలతో మసీదుల్లో ఆధ్యాత్మికత సంతరించుకుంది.

దరఖాస్తుల ఆహ్వానం

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గంలో ఏటా ఇంగ్లిష్ లిటరరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత ఆంగ్ల శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకుడు మల్లికార్జున ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు సెల్: 9849 086826, 6281 883733, 9441950872, 9985 656726 లో సంప్రదించాలన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



వీరేష్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మెట్టు

కణేకల్లు: కణేకల్లులోని వైఎస్సార్‌సీపీ నాయకుడు తండా వీరేష్ కుటుంబాన్ని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి ఆదివారం పరామర్శించారు. తండా వీరేష్ తండ్రి తండా బసవరాజు ఇటీవల మృతి చెందారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, హనుమంతరావు, హల్లి నాగరాజు, డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

శుభకార్యం



వధూవరులను ఆశీర్వదిస్తున్న అనంత

బెళుగుప్ప: కళ్యాణదుర్గంలోని శ్రీనివాస కళ్యాణ మంటపంలో ఆవులెన్నుకు చెందిన సీనియర్ నాయకులు గొల్ల తిప్పయ్య సోదరుడు చిన్న తిప్పేస్వామి కుమార్తె సుస్మిత, మల్లికార్జున వివాహం ఆదివారం జరిగింది. వేడుకకు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం విజయ్ భాస్కర్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రామాంజనేయులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ రమణయాదవ్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కన్నేపల్లి వేడుకలో..



వధూవరులను ఆశీర్వదించిన తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం : మండలంలోని పడమటి కోడిపల్లి గొల్లల దొడ్డికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు జయన్న కుమారుడు తిప్పేస్వామి, లావణ్య వివాహం కన్నేలపల్లిలో ఆదివారం జరిగింది. మాజీ ఎంపీ, సమన్వయకర్త తలారి రంగయ్య హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రంపల్లి కృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్ కుమార్, లీగల్ సెల్ అడ్వొకేట్లు హనుమంతెడ్డి, దాదా ఖలందర్ , బీటీ రామాంజనేయులు, మండల కన్వీనర్ ఎమ్మెస్ హనుమంతరాయుడు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు అభిలాష్ రెడ్డి, మండల యూత్ కన్వీనర్ కొండాపురం రాము, నాయకులు బాధపల్లప్ప, గోవింద, మంజు, మద్దిలేటి రాజు, నరసింహమూర్తి, హనుమంత, మంజు, జానీ, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందవాడలో బైరెడ్డి సిద్దార్థ జన్మదిన వేడుకలు

బొమ్మనహాళ్: వైఎస్సార్‌సీపీ యువజన నేత బైరెడ్డి సిద్దార్థరెడ్డి జన్మదిన వేడుకలను గోవిందవాడ గ్రామంలో ఆదివారం నిర్వహించారు. యూత్ నాయకులు కిరణ్, నవీన్, నరసింహా, సునీల్, సురేంద్ర, వన్నూరుస్వామి గంటి, మహమ్మద్, కలందర్ తదితరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

పప్పుశనగ.. గిట్టుబాటు కాదప్పా

అప్పు చేసి పప్పుకూడు తిన్న చందంగా రైతుల పరిస్థితి ఉంది.. ఎంతో ఆశతో అప్పు చేసి పప్పుశనగ సాగు చేస్తే .. ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. తీరా కల్లాల్లోకి పంట వచ్చే సరికి ధరలు దిగిపోతున్నాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుందామనుకుంటే .. వ్యాపారులు చెప్పిందే ధర.. చేతికందిందే లాభమన్నట్లయ్యింది. ఉన్న ధరకే అమ్ముకోలేక, కల్లాల్లో నిల్వ ఉంచుకోలేక గోదాములకు తరలించాల్సి వస్తోంది.

– బెళుగుప్ప :

ధర లేక రైతుల దిగాలు

- కనీస మద్దతు ధర కరువు
- విక్రయాలు ఆలస్యమైతే నష్టమే..
- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రయోజనం
- కల్లాల్లో ఉంచుకోలేక ప్రైవేట్ గోదాములకు తరలిస్తున్న వైనం



తగ్గుపర్తిలో పప్పుశనగను గ్రేడింగ్ చేసి బస్తాలకు నింపుతున్న రైతులు



ప్రైవేట్ గోదాములో నిల్వ చేసిన పప్పుశనగ

బెళుగుప్ప: ఉరవకొండ మండలంలోని బెళుగుప్ప, వజ్రకరూరు, విడపనకల్లు, ఉరవకొండతో పాటు, రాయదుర్గం నియోజకవర్గంలోని పలు మండలాల్లో నల్లరేగడి భూముల్లో రబీలో ప్రధాన పంటగా పప్పుశనగ సాగు చేశారు. రబీలో ప్రధాన పంట అయిన పప్పుశనగను రైతులు అక్టోబర్‌లో సాగు చేసి 90 రోజుల కాల వ్యవధి పంటగా పండించారు. ఎకరం పంట సాగుకు దుక్కి, సేద్యపు పనులు మొదలు విత్తు ఖర్చు, రసాయన మందుల పిచికారీ, నూర్పిడి వరకు రూ.20 వేల వరకు పెట్టుబడి పెట్టారు. రెండు క్వింటాళ్ల నుంచి ఐదు క్వింటాళ్ల వరకు సరాసరి దిగుబడి వచ్చింది. దాదాపు 4 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల దిగుబడులను రైతులు సాధించారు. విత్తన సాగు సమయంలో క్వింటా రూ.7వేల వరకు ధర పలికింది. ప్రస్తుత మార్కెట్ ధర క్వింటాకు రూ.5 వేల నుంచి రూ. 5,500 మధ్య పలుకుతోంది. నాణ్యత లేదని వ్యాపారులు సుమారు ఐదు కేజీల వరకు క్వింటాకు అదనంగా తీసుకుంటున్నారు. దీంతో రైతుకు పెట్టుబడులు దక్కని దుస్థితి. ఒక కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఎకరానికి రూ.5వేల నుంచి రూ. పది వేల వరకు కౌలు చెల్లించి పంట సాగు చేసారు. ప్రస్తుత దిగుబడి, ధరలను బట్టి కౌలు రైతులు మరింత నష్టపోయారు.

గోదాముల్లో అవకతవకలు.. వాటిపైనే ఆధారం

మండలంలోని బెళుగుప్ప, తగ్గుపర్తి, దుద్దేకుంట గ్రామాల్లోని పలువురు ప్రైవేట్ వ్యాపారులు నిర్మించిన గోదాముల్లో పప్పుశనగ నిల్వల్లో అవకతవకలపై రెండు,మూడేళ్లగా స్టేషన్‌లో పలు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఆశాజనకంగా ధరలు లేకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో కేసులు నమోదై ఉన్నా .. అలాంటి గోదాముల్లోనే రైతులు పప్పుశనగ నిల్వ ఉంచుకున్నారు. అద్దెలు, రవాణా, హమాలీ ఖర్చులు భరిస్తున్నారు. మరికొందరు రైతులు కేసులు ఉన్న గోదాముల్లో నిలువ ఉంచడం సరికాదని భావించి అందినకాడికి బయటి వ్యాపారులు నిర్ణయించిన ధరకే విక్రయిస్తున్నారు.

ఉరవకొండ, రాయదుర్గం నియోజకవర్గాల్లో పప్పుశనగ సాగు విస్తీర్ణం ఇలా..	
మండలం పేరు	సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)
ఉరవకొండ	12,189
వజ్రకరూరు	12,477
విడపనకల్లు	10,486
బెళుగుప్ప	6,549
డి.హిరేహాళ్	3,490
కణేకల్లు	9,923
మొత్తం	55,114

విక్రయాలు ఆలస్యమయ్యే కొద్దీ నష్టమే:

పప్పుశనగ పంట దిగుబడుల విక్రయాలు ఆలస్యమయ్యే కొద్దీ రైతులకు నష్టమే మిగులుతుంది. నూర్పిడి సమయాల్లో ధరలు తగ్గుతూ వస్తున్నాయి. ధర పతనంతో పాటు దిగుబడులు బాగా ఎండిపోయి తూకాలు కూడా తగ్గుతూ వస్తున్నాయి. పప్పుశనగకు కీటకాలు, పురుగుల బెడద అధికంగా ఉంటోంది. నెలలు గడవక ముందే పప్పుశనగకు పురుగు ఆశించే ప్రమాదం ఉంది. సమస్యలను అధిగమించాలంటే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

ఆన్‌లైన్ మార్కెటింగ్ ధరతో మేలు జరిగింది..



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం హోదాలో రైతులకు వెన్నుదన్నుగా నిలిచారు. అగ్రిబోర్డు కమిటీలను ఏర్పాటు చేసి, వ్యవసాయ సలహాలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు రైతుల వద్దకు అధికారులను పంపారు. ఏరోజుకారోజు మార్కెటింగ్ ఆన్‌లైన్ ధరలతో కల్లం వద్దకే వెళ్లి పంట దిగుబడులను కొనుగోలు చేయించారు. కూటమి ప్రభుత్వం కూడా కొనుగోలు కేంద్రాల ద్వారా పప్పుశనగ కొనుగోలు చేయాలి.

– పాటిల్ శ్రీనివాస్,
వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ,
బెళుగుప్ప

గిట్టుబాటు ధర కల్పించాలి



రబీ ప్రధాన పంట అయిన పప్పుశనగను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు కల్పించాలి. బయటి మార్కెట్ ధర తక్కువగా ఉంది. దీనికితోడు రివాజు కింద క్వింటాకు సుమారు 5 కిలోలు రైతుల నుంచి తీసుకుంటున్నారు. ఎకరం సాగుకు రూ.20 వేలకు పైగా పెట్టుబడి పెడితే ప్రస్తుత ధరలు చూస్తే గిట్టుబాటు కావడంలేదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే కొంతైనా ఊరట లభిస్తుంది.

– రైతు భాస్కర్‌రెడ్డి,
నక్కలపల్లి గ్రామం, బెళుగుప్ప మండలం

క్వింటా రూ.10 వేలుతో కొనుగోలు చేయాలి



రబీ ప్రధాన పంట అయిన పప్పుశనగను రైతులు నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా క్వింటాకు రూ.10 వేలు చొప్పున చెల్లించాలి. గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారు. రైతాంగాన్ని కొనుగోలు కేంద్రాలతోనూ, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలతో ఆదుకోవాలి. త్వరలోనే ఉరవకొండ నుంచి కలెక్టరేట్ వరకు రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్నాం.

– బీహెచ్ రాయుడు,
రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

ప్రభుత్వానికి నివేదికలు పంపాం



మండంలోని ఖరీఫ్, రబీ ప్రధాన పంటల సాగు విస్తీర్ణం, పంటల దిగుబడి వివరాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు పంపాం. రబీ పప్పుశనగ పంట వివరాలూ పంపాం. పప్పుశనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతి రాగానే ప్రారంభిస్తాం. ఇప్పటికే అంకంపల్లి, బెళుగుప్ప గ్రామాల్లో కందుల కొనుగోలు కేంద్రాల్లో 373 టన్నులను 220 మంది రైతులతో కొనుగోలు చేశాం.

– పృథ్వీసాగర్, బెళుగుప్ప ఏఓ

గిట్టుబాటు ధర కల్పించాలని పాదయాత్ర



ముద్దలాపురంలో పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్/కళ్యాణదుర్గం రూరల్/కూడేరు/బెళుగుప్ప: పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ తో చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బీహెచ్ రాయుడు పిలుపునిచ్చారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు ఉరవకొండ నుంచి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వరకు పాదయాత్ర ఉంటుందన్నారు. ఆదివారం రాయదుర్గంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద పాదయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. సీపీఎం నాయకులు నాగరాజు, మల్లికార్జున, తిమ్మరాజు, మధు, రమేష్, శంకర్, రామాంజనేయులు, ఆంజనేయులు పాల్గొన్నారు. **కళ్యాణదుర్గం** తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బీహెచ్ రాయుడు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ ఆధ్వర్యంలో పాదయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. **కూడేరు మండలం** ముద్దలాపురంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి ఆదివారం పర్యటించారు. బ్యాడిగి మిర్చి రైతులను కలిసి పంట దిగుబడి, మార్కెట్లో ధరపై అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ ధనుంజయ్య, రైతు సంఘం నాయకులు వీరప్ప, నారాయణ రెడ్డి, చిదంబరమ్మ, వ్యకాసం నాయకులు వెంకటేశులు, కరీం బాషా, రాధాకృష్ణ, మల్లికార్జున పాల్గొన్నారు.

బెళుగుప్పలో ఆదివారం స్థానిక హమాలీ యూనియన్ కార్యాలయం వద్ద పాదయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. రైతులు పండించిన మిరప, పత్తి, పప్పుశనగ, సీడ్ జొన్న తదితర పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి భీమన్న, స్థానిక నాయకులు వెంకటేశులు, తిమ్మప్ప, మారెన్న, పాతన్న, నరసింహులు, మల్లి పాల్గొన్నారు.

హాస్టల్ స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకోం

ఉరవకొండ: పట్టణ నడిబొడ్డున ఉన్న శ్రీగాంధీ హరిజన హాస్టల్ స్థలాన్ని ఒక్క సెంటు ఆక్రమించుకోవాలని చూసినా ఉద్యమిస్తామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అన్నారు. ఆదివారం ఉరవకొండ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న గాంధీ హరిజన హాస్టల్ స్థలాన్ని పరిశీలించారు. సాకే హరి మాట్లాడుతూ 1933లో గట్టు వెంకటరమణప్ప 533–బీలోని 1.65 ఎకరాల స్థలాన్ని హరిజనుల కోసం కేటాయించారన్నారు. అయితే పక్కనే ఉన్న 1.63 ఎకరాల స్థలాన్ని భూశెట్టి గోవిందప్పశెట్టి, దండా నారాయణస్వామి 1992లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలుస్తోందన్నారు. అధికారులు రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల జగదీష్, పాల్తూరు ఆనందరాజ్, కోనాపురం ఎర్రిస్వామి, లత్తవరం చంద్రశేఖర్, ముష్టూరు ఎర్రిస్వామి, ఆమిద్యాల దేవమ్మ, దండోరా మీనుగ రమేష్, వెలిగొండ బసవరాజు పాల్గొన్నారు.

గవిమఠంలో చలువ పందిళ్లు

ఉరవకొండ: ఈనెల 4 నుంచి ప్రారంభమయ్యే గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఆదివారం ఏర్పాట్లను గవిమఠం సహాయ కమిషనర్, మేనేజర్ కె.రాణి పర్యవేక్షించారు. సహాయ కమిషనర్ మాట్లాడుతూ గవిమఠం బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు జిల్లా నలమూలల నుంచే కాక కర్ణాటక నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారన్నారు. ఎండ నుంచి రక్షణ పొంది భక్తులు సేద తీరేందుకు చలువ పందిళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాత్కాలిక కొళాయిలు, చల్లని నీటి కుండలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు గోపి, నారాయణ స్వామి పాల్గొన్నారు.

కాలిపోయిన వైర్లు,పైపులు

వజ్రకరూరు: మండలంలోని పొట్టిపాడు హంద్రీనీవా ప్రధాన కాలువ సమీపంలో పొలాల్లోని వైర్లు, పైపులు పూర్తిగా కాలిపోయాయి.హంద్రీనీవా ప్రధాన కాలువ పరిసర ప్రాంతంలో రైతులు పలు రకాల పంటలు సాగు చేశారు. మోటార్లు ఏర్పాటు చేసుకొని కాలువలోని నీటిని పంటలకు వాడుకుంటున్నారు. ఆదివారం మధ్యాహ్నం రైతులకు చెందిన వైర్లు, పైపు లకు మంటలు వ్యాపించి, పూర్తిగా కాలిపోయాయి.దీంతో సుమారు 30 మంది రై తులకు రూ.5లక్షల వరకు నష్టం జరిగింది.

వైభవం..అంజన్న రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

కుందుర్పి : మండలంలోని వడ్డే పాళ్యం గ్రామంలో గుడిబండ ఆంజనేయ స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామి రథంపై కర్ణాటక రాష్ట్రం చెళ్లెకెర ఎమ్మెల్యే రఘుమూర్తి హెలికాప్టర్ ద్వారా పూలవర్షం కురిపించారు. రథోత్సవం సందర్భంగా ఆలయంలో అగ్నిహోమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు , కళాకారులు నృత్యాలు , డప్పు వాయిద్యాల నడు రథోత్సవం సాగింది. స్వామిని దర్శించుకునేందుకు ఆంధ్ర కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. డీఎస్పీ రవిబాబు , సీఐ నీలకంఠేశ్వర , కందుర్పి ఎస్ఐ నరేష్ బందోబస్తు పర్యవేక్షించారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



సీడ్ రోవర్స్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కణేకల్లు: వ్యవసాయంలో సంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని బెంగళూరుకు చెందిన అగ్రిటెక్ స్టార్టప్ క్రాప్‌నా సీఈఓ మహమ్మద్ కబీర్ తెలిపారు. కణేకల్లు, కణేకల్లుక్రాస్‌లో కొత్త టెక్నాలజీతో రూపొందించిన వివిధ పరికరాలపై అగ్రిటెక్ స్టార్టప్ క్రాప్ నా బృందం రైతులకు అవగాహన కల్పించారు. మొక్కజొన్న, మిర్చి, టమోటా, జొన్న తదితర పంటలకు ఆశించిన చీడపీడలు, తెగుళ్లను సీడ్ రోవర్ 0.1 సాయంతో గుర్తించొచ్చన్నారు. ఈ రోవర్ ఏ మొక్కకు ఏ వ్యాధి ఆశించిందో ఫొటో క్యాప్చర్ చేస్తోందని, తద్వారా వ్యాధి ఏ దశలో ఉందో స్పష్టంగా తెలుసుకోవచ్చన్నారు. సీడ్ రోవర్ 0.2 నేలపై వెళుతూ మొక్క అడుగుభాగం వరకు రసాయన మందులను పిచికారీ చేస్తోందన్నారు. ఈ రోవర్ అవసరమైన మొక్కకు మాత్రమే మందును స్ప్రే చేస్తోందని, దీంతో పురుగు మందుల వినియోగం నియంత్రించొచ్చన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్తేజం



రాయదుర్గంటౌన్: రాయదుర్గం పట్టణ, మండల వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల జాబితాను ఆదివారం కేంద్ర పార్టీ కార్యాలయం విడుదల చేసింది. నూతనంగా ఎన్నికైన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులందరూ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ పట్టణ అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే: వైఎస్సార్‌సీపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జె.అరవింద్‌బాబు, మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఎంవీ శారదాదేవి, రైతు విభాగం అధ్యక్షుడిగా పైతోట నాయకుల నాగేంద్ర, బీసీ సెల్ అధ్యక్షుడిగా పుడుగోసి బాలకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా వి.లక్ష్మీ నారాయణ, ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా ఎరుకుల ఎర్రిస్వామి, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎస్.దాదాఖలందర్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడుగా జెకర్య, విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా కె.ప్రశాంత్‌యాదవ్, పంచాయితీరాజ్ విభాగం అధ్యక్షుడుగా కె.రామచంద్ర, మున్సిపల్ విభాగం అధ్యక్షుడిగా కె.శ్రీనివాసులు, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షుడుగా పి.గిరిజాపతి, వలంటీర్ల విభాగం అధ్యక్షుడుగా ఇమ్రాన్, వాణిజ్య విభాగం అధ్యక్షుడుగా గోనబావి నిజాముద్దీన్, వీవర్స్ విభాగం అధ్యక్షుడుగా వరదా శ్రీనివాసులు, వైఎస్ఆర్ టీయూసి అధ్యక్షుడిగా కె.ఆనంద్‌రెడ్డి, అంగన్‌వాడి విభాగం అధ్యక్షుడుగా ఏ.సురేష్, కల్చరల్ విభాగం అధ్యక్షుడుగా పి.లేపాక్షి, సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడుగా జె.అల్తాఫ్, విహ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా డి.శివన్న, పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడిగా పేర్మి తిప్పేస్వామిని నియమించారు.

వైఎస్సార్‌సీపీ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే: వైఎస్సార్‌సీపీ రాయదుర్గం మండల యువజన విభాగం అధ్యక్షుడిగా టి.తిమ్మప్ప , మహిళా విభాగం అధ్యక్షురాలుగా పుష్పావతి, రైతు విభాగం అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడుగా బి.ఆంజనేయులు, ఎస్‌సీ సెల్ అధ్యక్షుడిగా హెచ్.ఎర్రిస్వామి, ఎస్‌టీ సెల్ అధ్యక్షుడిగా వెంకటేశ్‌నాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా సర్మాస్‌ఖాన్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా బి.రామకృష్ణ, లీగల్ సెల్ అధ్యక్షుడిగా పాటిల్ వెంకటరెడ్డి, వైఎస్ఆర్‌టీయూసీ అధ్యక్షుడిగా హెచ్.కిష్టప్ప, ఐటీ విభాగం అధ్యక్షుడిగా బి.వన్నూరుస్వామి, వీవర్స్ విభాగం అధ్యక్షుడిగా కె.లాలుస్వామి, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా పాటిల్ సోమశేఖర్‌రెడ్డి, పంచాయితీరాజ్ విభాగం అధ్యక్షుడిగా ఎస్.ఆంజనేయులు, వలంటీర్స్ విభాగం అధ్యక్షుడిగా పి.అజయ్‌రెడ్డి, విహ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా రాయుడునాయక్, కల్చరల్ విభాగం అధ్యక్షుడు జి.గోవిందప్ప, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షుడిగా రాఘవేంద్రరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా యు.నాగేంద్ర, సోషల్ మీడి యా విభాగం అధ్యక్షుడుగా జి.సురేష్, పబ్లిసిటీ విభా గం అధ్యక్షుడిగా యు.ప్రతాప్‌లను ఎన్నుకున్నారు.

బొమ్మనహాళ్, డీహీరేహాళ్ మండల అధ్యక్షులు..

బొమ్మనహాళ్, డీ.హీరేహాళ్: బొమ్మనహాళ్ మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్తేజం వచ్చింది. పార్టీ కోసం పనిచేసిన వారికి పట్టం కట్టారు. యూత్ వింగ్ అధ్యక్షుడిగా బి. వన్నూరుస్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా వై. అంబమ్మ, బీసీ సెల్ డి. వెంకటేష్, ఎస్సీ సెల్ ఎం. వన్నూరుస్వామి, మైనార్టీ సెల్ ఖాజాసాబ్, పంచాయతీ వింగ్ బి.వి ఆంజినేయులు, ఆర్‌టీఐ వింగ్ వన్నూరుస్వామి, వలంటీర్స్ వింగ్ కె. హనుమంతు, వాణిజ్య విభాగం కె. నాగరాజు, వీవర్స్ వింగ్ శీనప్ప, వైఎస్సార్ టీయూసీ కె. బసవరాజు, సాంస్కృతిక విభాగం జగదీష్‌రెడ్డి, సోషల్ మీడియా వింగ్ డి. రమేష్, దివ్యాంగుల విభాగం బి. వన్నూరుస్వామి, పబ్లిసిటి వింగ్ ఎన్. దేవన్నలను ఎంపిక చేశారు.

డి.హీరేహాళ్: యూత్ వింగ్ అధ్యక్షుడిగా హెచ్.కె హనుమంతరెడ్డి, బీసీ సెల్ టి. ఒబయ్య, ఎస్సీ సెల్ హెచ్. ఎల్లప్ప, ఎస్టీ సెల్ గోవింద రాజు నాయక్, మైనార్టీ సెల్ జి. హుసేన్‌సాబ్, విద్యార్థి విభాగం కె. నాగప్ప, పంచాయతీ వింగ్ ఎస్. మంజునాథ్, వలంటీర్స్ వింగ్ మంగళి రామకృష్ణ, వాణిజ్య విభాగం కురుబ ఆనంద్, వీవర్స్ వింగ్ కె. ప్రహ్లాద, వైఎస్సార్ టీయూసీ జి. రాజశేఖర్‌రెడ్డి, లీగల్ సెల్ బోయ బసప్ప, సాంస్కృతిక విభాగం ఎం. దురుగప్ప, సోషల్ మీడియా వింగ్ కె. గిరిబాబు, ఐటీ వింగ్ ఎం. నరేష్, దివ్యాంగుల విభాగం కురుబ రమేష్, డాక్టర్స్ వింగ్ బి. గోవింద, పబ్లిసిటీ వింగ్ ఎస్. ఆనంద్ లను ఎంపిక చేశారు.

కణేకల్లు అధ్యక్షులు వీరే..

కణేకల్లు: వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను పార్టీ అధిష్టానం నియమించింది. కణేకల్లు మండల వైఎస్సార్‌సీపీ యూత్ వింగ్ అధ్యక్షులుగా కె.తేజ, మహిళ విభాగం అధ్యక్షులుగా సునీత, రైతు విభాగం అధ్యక్షులుగా కేశవరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులుగా గోపాల్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులుగా హరిజన మరియమ్మ, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా తిమ్మరాజు, మైనార్టీసెల్ అధ్యక్షులుగా మక్బూల్‌బాష, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులగా మణికంఠ, మున్సిపల్ వింగ్ అధ్యక్షులుగా ఎర్రిస్వామి, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులుగా శ్రీకాంత్, పంచాయితీరాజ్ వింగ్ అధ్యక్షులుగా వీరన్న, ఆర్‌టీఐ వింగ్ అధ్యక్షులుగా బి.సురేష్, వలంటీర్స్ వింగ్ అధ్యక్షులుగా ఎం.ఎర్రిస్వామి, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా వంద్రప్ప, వీవర్స్ వింగ్ అధ్యక్షులుగా కె.సుధాకర్, వైఎస్ఆర్‌టీయూ అధ్యక్షులుగా చంద్రలను నియమించారు.

ఉరవకొండ నియోజకవర్గ అనుబంధ విభాగాల కమిటీలు ఇవే..

ఉరవకొండ: నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఉత్తర్వులు ఇచ్చింది. అనుబంధ విభాగాల అధ్యక్షులు సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి, అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. **ఉరవకొండ పట్టణం:** యూత్‌వింగ్-సింగాడి ధనరాజ్, మహిళా విభాగం-లక్ష్మీదేవి, రైతువిభాగం-కురుబపెద్దరాజు, బీసీసెల్-జోగి హనుమంతు, ఎస్సీసెల్-గంగాధర్, మైనార్టీ సెల్-గద్దం జిలాన్, పంచాయతీ రాజ్ వింగ్-మల్లికార్జున, వలం టీర్స్ వింగ్-మండ్లరాజశేఖర్, అంగన్‌వాడీ వింగ్-బీటీ నాగవేణి, దివ్యాంగుల విభాగం-వడ్డే ఆంజ నేయులు, వీవర్స్ వింగ్-కొత్తపల్లి హరినాథ్, యువజన విభాగం- మారేష్, కల్చరల్ విభాగం-జోగి వెంకటేష్, సోషల్ మీడియా వింగ్-శంక ర్, ఆర్‌టీఐ వింగ్-భాస్కర్, పబ్లిసిటీ వింగ్-సతీ ష్

రూరల్:యూత్‌వింగ్-ఉదయ్‌రెడ్డి, మహిళా విభాగం-తలారి సుంకమ్మ, రైతు విభాగం- రమేష్, బీసీసెల్-ధనంజయ, ఎస్సీసెల్- మల్లప్ప, మైనార్టీ సెల్-దాదా, స్టూడెంట్ వింగ్-నాగరాజు, పంచాయతీరాజ్ వింగ్-ఓబుళేసు, ఆర్‌టీఐ వింగ్-రంజాన్ సాహెబ్, వలంటీర్స్ వింగ్-దిలీప్‌రెడ్డి, యువజన విభాగం-వీరభద్రప్ప, వైఎస్సార్ టీయూసీ-భీమ్‌రాజ్,కల్చరల్‌వింగ్-ఈడిగబాబు, సోషల్ మీడియా వింగ్-సుధాకర్, దివ్యాంగుల విభాగం-అయ్యప్ప, పబ్లిసిటీ వింగ్-వెంకట్‌రెడ్డి

బెళుగుప్ప:యూత్ వింగ్ అధ్యక్షులు- మిడతల భరత్‌రెడ్డి, మహిళా విభాగం-పాటిల్ శిల్ప, రైతు విభాగం-శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ -కురుబ వెంకటేశులు, ఎస్‌సీసెల్-మూమళ్ల రా మాంజనేయులు, మైనార్టీసెల్-చిన్నమస్తాన్‌వలి, క్రిస్టియన్ మైనార్టీ సెల్-పెద్దన్న, స్టూటెండ్ వింగ్-శ్రీనాథ్‌రెడ్డి, పంచాయతీరాజ్ వింగ్-ఎర్రిస్వామి, ఐటీవింగ్-బోడిమళ్ల రవీంద్రరెడ్డి, వలంటీర్స్ వింగ్-ప్రవీణ్, యువజన విభాగం-ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్‌టీయూసీ-బాలిరెడ్డి, కల్చరల్‌వింగ్-ముత్యాల్‌రెడ్డి, సోషల్ మీడియావింగ్-వీరాంజినేయులు, దివ్యాంగుల విభాగం-రాజేష్, పబ్లిక్‌సిటీ వింగ్-శ్రీనివాసరెడ్డి

కూడేరు మండలం: యూత్ వింగ్-కేశన్న, మహిళా విభాగం-జయమ్మ, రైతువిభాగం-సిద్దారెడ్డి, బీసీసెల్-సుబ్బయ్య, ఎస్‌సీసెల్-నరసింహులు, ఎస్టీసెల్- శంకర్‌నాయక్, మైనార్టీ వింగ్-సద్దార్ పల్లి, స్టూడెంట్ వింగ్-రంగేగణేష్, పంచాయతీ రాజ్ వింగ్-చంద్రశేఖర్, వలంటీర్స్‌వింగ్- విజయ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌టీయూసీ-లక్ష్మీనర సప్ప, యువజన విభాగం-రామాంజనేయులు, క్రిస్టియన్ మైనార్టీసెల్-చిదంబరి, కల్చ రల్‌వింగ్-సంగప్ప, సోషల్ మీడియా వింగ్-లక్ష్మన్న యాదవ్, ఆర్‌టీఐ వింగ్-పరమేష్‌రెడ్డి, దివ్యాంగుల విభాగం-పెద్దన్న, పబ్లిసిటీ వింగ్-శ్రీనివాసులునాయుడు.

వజ్రకరూరు: యూత్‌వింగ్-గోవర్ధన్, మహిళావిభాగం-కమలమ్మ, రైతు విభాగం-ప్రసాద్‌రెడ్డి, బీసీసెల్-సుధాకర్, ఎస్సీసెల్-కిష్టప్ప, మైనార్టీ సెల్- హబీబీషేక్, స్టూడెంట్ వింగ్-రవిచంద్ర నాయక్, పంచాయతీరాజ్ వింగ్-విజయ్, వలంటీర్‌వింగ్-తిమ్మారెడ్డి, వైఎస్సార్‌టీయూసీ- వడ్డే లింగరాజు, యువజన విభాగం-ప్రకాష్‌రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీసెల్-దేవర సునీల్, కల్చరల్ వింగ్-నారాయణప్ప, సోషల్ మీడియా వింగ్-బెస్తబాలు, ఆర్‌టీఐవింగ్-మధు, పబ్లిసిటీ వింగ్-విద్యానాథ్‌రెడ్డి

విడపనకల్లు: యూత్‌వింగ్-బొమ్మక్కగారివన్నూరుస్వామి, మహిళా విభాగం-బోయ ఓబుళమ్మ, రైతువిభాగం-తిమ్మారెడ్డి, బీసీసెల్-ఓబుళేసు, ఎస్సీసెల్-ఉమాశంకర్, మైనార్టీసెల్-లతీఫ్, పంచాయతీరాజ్ వింగ్-తిమ్మరాజు, ఆర్‌టీఐవింగ్-బోయ ప్రహల్లాద్, వలంటీర్స్ వింగ్-కుళ్లాయిస్వామి, యువజన విభాగం-బోయ రామాంజినేయులు, వైఎస్సార్‌టీయూసీ-మాలసుంకన్న, కల్చరల్‌వింగ్- శ్రీరాములు, సోషల్ మీడియా వింగ్-సిద్దార్థ దేశాయ్, పబ్లికసిటీ వింగ్-రామకృష్ణ.